


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 27 జనవరి 2025 | 8 పేజీలు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రాలలో కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు,అధికారులు,ప్రజలు పాల్గొని జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.
















### సూర్య దినపత్రిక యూనిట్ కార్యాలయంలో

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సూర్య దినపత్రిక కరీంనగర్ యూనిట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్రాంచ్ మేనేజర్, బ్యూరో బోనాల వెంకటేష్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యూనిట్ కార్యాలయాన్ని సుందరంగ ముస్తాబు చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని, స్వయంగా రాజ్యాంగాన్ని రూపొందించి అమలులోకి తెచ్చుకొని 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ వసంతంలోకి అడుగు పెట్టడం ఎంతో గొప్ప విశేషం అని అన్నారు. వేడుకలకు హాజరైన రామకృష్ణ కాలనీ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ రిపోర్టర్ ప్రవీణ్ రెడ్డి ,డెస్క్ జర్నలిస్టులు జనార్ధన్, నాగరాజు, ఫోటోగ్రాఫర్ రంజిత్ పాల్గొన్నారు.



### సొసైటీల లెక్కలు అడిగితే

## కోర్టును ఆశ్రయిస్తారా.?

### - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సూర్య జగిత్యాల



సొసైటీల లెక్కలు అడిగితే కోర్టు ను ఆశ్రయిస్తారా.? అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల లో ఆదివారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ నుండి రిజిస్టర్డ్ కోపరేటివ్ అధికారులు వచ్చి 13 రోజులు ఎంక్వయిరీ చేసిన తర్వాత ఎంక్వయిరీ రిపోర్టును సబ్మిట్ చేయకముందే కోర్టును ఆశ్రయించారన్నారు.సొసైటీలో లెక్కలు అడిగినం దుకు మాకు ఎదురు దాడి చేస్తున్నారు. ఎమ్మెల్యేగా ప్రభుత్వ విప్ గా బాధ్యత గల పౌరుడిగా రైతుల డబ్బులు ఏం చేశారని ప్రశ్నించానన్నారు. ఎలాంటి తప్పు చేయనప్పుడు లెక్కలు చూపించాలి, సొసైటీలకు సంబం ధిన డబ్బులకు లెక్కలు ఉండకూడదా అంటూ మాజీమంత్రి కొప్పులకు సూటి ప్రశ్న వేశారు. రాష్ట్రంలో కెసిఆర్ దోచుకున్నట్లు ఇక్కడ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యవహరించారు. అసలు పెగడపల్లిలో కట్టిన షాపింగ్ కాంప్లెక్స్ వల్ల ఎవరికి ఉపయోగం జరిగిందన్నారు. 2016లో మొదలైన రోళ్ల వాగు ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేక పోయారు.రైతులే వాళ్లకు సమాధానం చెప్తారు. లెక్కలు అడిగినందుకు వాడు వీడు అంటూ సంభోదిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి తన సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొని పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నూతన రేషన్ కార్డుల జారి వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, అర్హులైన చివరి లబ్ధి దారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమలవుతుందని, ఎవరు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాలో 58 వేల 896 మంది రైతులకు 446 కోట్ల 54 లక్షల రూపాయల మేర 2 లక్షల రుణ మాఫీ చేసిందని, 26 వేల 652 మంది రైతుల నుంచి 2 లక్షల 29 వేల క్వింటాళ్ల కు పైగా సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 85 కోట్ల 33 లక్షల రూపాయలు బోనస్ అందించిందని అన్నారు. గ్రామ సభల ద్వారా ప్రాథమికంగా 13 వేల 638 మందిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు, 12 వేల 705 నిరుపేద కుటుంబాలను నూతన రేషన్ కార్డు జారీకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం, సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేసిందని అన్నారు. గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఆరోగ్య శ్రీ క్రింద 17 వేల 750 మందికి 40 కోట్ల 50 లక్షల రూపాయల వైద్య సేవలు అందించామని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, మాతా శిశు ఆసుపత్రిలో నార్మల్ స్కానింగ్ తో పాటు టిఫ్ఫా స్కానింగ్ సేవలను అందుబాటులో పెట్టామని అన్నారు. పెద్దపల్లిలో బస్సు డిపో ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిడిఓ ప్రాంగణంలోని భూమి ఆర్టిసి కు అప్పగించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.

చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య ద్వారా స్వశక్తి మహిళా సంఘాలకు 102 కోట్ల 11 లక్షల 50 వేల రూపాయలు, మెప్మా ద్వారా మరో 113 స్వశక్తి సంఘాలకు 14 కోట్ల 62 లక్షల 50 వేల బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి డాక్టర్ హేమంత్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్. మంజుల, డిసిపి ఎం.చేతన, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయు జెండాను ఆవిష్కరించిన కలెక్టర్

**- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**
**- హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- ఉత్తమ ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంస పత్రాల అందజేత**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్యాంప్ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి పనులు, వివిధ పథకాల సందేశాన్ని కలెక్టర్ వివరించారు.భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కలెక్టర్ వివరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు అమలు చేస్తూ, నూతన రేషన్ కార్డులను నేటినుంచి అమలు చేయనున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతల్లో 352 కోట్ల 74 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని వెల్లడించారు.మహాలక్ష్మి పథకం,ఇందిరా మహిళా శక్తి,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్ల పథకం లాంటి ప్రజాకర్షణ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.ప్రజారోగ్యానికి భరోసా ఇచ్చేందుకు ఆరోగ్యశ్రీ పరిమితిని పది లక్షలకు పెంచామని, సిరిసిల్ల నేతనుల చిరకాల వాంఛ అయినా డిపో ఏర్పాటు చేశామని వివరించారు.అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అందజేసి, అభినందించారు.

**-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నృత్యాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

**-ప్రతిష్టాత్మక పథకాలపై సీఎం వివరణ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ పై గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-పాఠశాలలో ఆకర్షణగా నిలిచిన విద్యార్థుల వేషధారణ**

**సూర్య గంగాధర**



గంగాధర మండలం లో 26వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలు పాఠశాలలను గణతంత్రదినోత్సవం నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. మండల కేంద్రంలోని స్థానిక వివేకానంద, మధురానగర్ నుండి సురభి కాన్వెంట్ హై స్కూల్, విన్నర్ ఎడ్జి, లక్ష్మీదేవి పరిధిలోని నరేంద్ర విద్యాలయం హై స్కూల్ దర్శకుడు సరస్వతి విద్యాలయం హై స్కూల్ సాయి విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థుల వేశాదారణ అందరిని ఆకట్టుకున్నాయి. మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనుపమ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో రాము జండా ఆవిష్కరణ చేయగా ఆయా పాఠశాలలో సంబంధిత యాజమాన్యాలు జండా ఆవిష్కరణ చేశారు .

## ఆందోళన చెందకండి.... అండగా ఉంటాం....

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి**

**సూర్య, వీణవంక**



ప్రజల ఆకాంక్షలను, కళలను నెరవేర్చే నాలుగు పథకాలకు ఆదివారం అంకురార్పణ చేయడం శుభ సూచకమని, ఇంత వరకు చరిత్రలో ఏ రాజకీయ పార్టీ, ప్రభుత్వం నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ లాంటి పథకాలను ప్రారంభించిన దాఖలాలు లేవని వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం వీణవంక మండల పరిధిలో నాలుగు పథకాలకు సంబంధించిన ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు పథకాలు ప్రతి ఒక్కరికి అందజేస్తామని, దీనిపై ప్రజలకు ఎవరికి ఆందోళన అవసరం లేదని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని తెలిపారు. ఇదే విధంగా మార్చి 31వ తేదీలోపు అన్ని గ్రామాల లబ్దిదారులకు పట్టాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, మాదాసి సునీల్, సతీష్ గౌడ్, రషీద్, కొరిమిళ్ళ తిరుపతి, సతీష్ గౌడ్, నరేష్, కొండల్ రెడ్డి, వీరయ్య, జగన్ రెడ్డి, మహేందర్, మధుకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ సాంబారి ప్రకాష్ తండ్రి.అశోక్ నివాసము ఇంటి నెంబరు 2-3-280 కూరగాయల మార్కెట్ రోడ్ మెటుపల్లి నివాసము మరియు మండలము జగిత్యాల జిల్లా గారు 1) గోడికె రాజన్న తండ్రి పెద్ద రాజం అలియాస్ పెద్ద రాజన్న, 2) గొడికె నడిపి రాజన్న తండ్రి పెద్ద రాజం అలియాస్ పెద్ద రాజన్న మరియు 3) గొడికె కిషన్ తండ్రి పెద్దరాజం అలియాస్ పెద్ద రాజన్న వీరి అందరి యొక్క నివాసము అయిలాపుర్ గ్రామము కోరుట్ల మండలం జగిత్యాల జిల్లా గార్లతో వారి యొక్క కుటుంబ వారసత్వ ఉమ్మడి ఆస్తి అయినా భూమి సర్వే నెంబరు 1225/1-3లో గల విస్తీర్ణము 45 గుంటల భూమి కోరుట్ల పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాల వాడ ప్రాంతంలో గలది, ఇట్టి భూమిని వారి కుటుంబ అవసరాల నిమిత్తం అమ్ముటకు నిర్ణయించుకొని నా క్లయింట్తో విక్రయ ఒప్పందం కుదుర్చుకున్నారు. విక్రయ ఒప్పందం ప్రకారం నా క్లయింట్ భయాన మరియు విక్రయదనం మొత్తం పూర్తిగ అమ్మకందారులకు చెల్లించినాడు. పైన తెలిపిన భూమి విక్రయ దారుల వాగ్దానం మేరకు విక్రయదనము పూర్తిగా చెల్లించి ఉండి రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి నా క్లయింట్ సిద్ధంగా ఉన్నామని ఎన్నిసార్లు చెప్పినా కాని ఉద్దేశపూర్వకంగా పై భూమి అమ్మకం దారులు ఏవో కారణాలు చెప్పుచు.రిజిస్ట్రేషన్ వాయిదా వేస్తూ వచ్చారు, ఈ మధ్యకాలంలో విక్రయ దారుల లో ఒకరైన గోడికె రాజం తండ్రి పెద్ద రాజం అలియాస్ పెద్ద రాజన్న గారు తేదీ 11-05-2023 రోజున మరణించినారు. ఇది అదునుగా తీసుకొని కీ.శే. గోడికె రాజం తండ్రి పెద్ద రాజం అలియాస్ పెద్ద రాజన్న వారసులు మరియు పైన తెలిపిన అతని తమ్ముళ్లు నా క్లయింట్ కు మళ్లీ ఏవో కారణాలు చెప్పుచు రిజిస్ట్రేషన్ ను ఇప్పటివరకు వాయిదా వేస్తూ వచ్చారు మరియు ఈ మధ్యకాలంలో నా క్లయింట్ విచారణ చేయగా ఇట్టి విక్రయ ఒప్పందం గల భూమి నా క్లయింట్ కు తెలియకుండా అతని ఒప్పందం గురించి దాచిపెట్టి వేరేవారికి విక్రయించ దలిచారని తెలియ వచ్చింది. కావున ఈ బహిరంగ ప్రకటన ద్వారా హెచ్చరించునది ఏమనగా పైన తెలిపిన సర్వే నెంబర్లలో గల భూమిని విక్రయ ఒప్పంద ప్రకారం నా క్లయింట్ కు మాత్రమే గొడికె రాజం వారసుల నుండి మరియు అతని తమ్ముళ్ల నుండి రిజిస్ట్రేషన్ చేయించుకునే హక్కు కలదు అట్టి భూమి పై ఇతరులు ఎవరైనా లావాదేవీలు జరిపిన చెల్లనేరవు మరియు నా క్లయింట్ తీసుకో బోయే చట్ట పరమైన చర్యలకు బాధ్యులు కాగలరు.కావున సమస్త ప్రజలకు ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలుపనైనది.

E. BHEERAIAH
Advocate
O/o. H.No.3-1-197/1,
Vasundra Nursing Home Complex,
Christian Colony KARIMNAGAR.- 505001


## వలస కార్మికుల గుడిసెలు దగ్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని సాయి నగర్ 7వ వార్డు కార్గిల్ లేక్ వద్ద వలస కార్మికుల గుడిసెలు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు చత్తీస్ గడ్ కు చెందిన వలస కార్మికులు సాయి నగర్ లో 14 కుటుంబాలు గుడిసెలు వేసుకుని నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఆదివారం రోజున కార్మికులు పనిలోకి వెళ్లిన తర్వాత ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యాయి.వారెవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పీ చేశారు.అప్పటికే పూర్తిస్థాయిలో బట్టలు,వంట సామాగ్రి బూడిద అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఐదు లక్షల మేర నష్టం వాటిల్లిందని ప్రభుత్వము తమను ఆదుకోవాలని కోరారు.ఈ సంఘటన స్థలానికి పట్టణ సీఐ కృష్ణ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## ప్రజల ఆకాంక్షల మేరకే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు

**- వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య హుజురాబాద్ రూరల్**



ప్రజల ఆకాంక్షల మేరకే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలు అయ్యాయని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. ఆదివారం హుజురాబాద్ మండలం ధర్మరాజు పల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశలను నెరవేర్చే నాలుగు పథకాలకు ఆదివారం అంకురార్పణ చేయడం శుభ సూచకమని, ఇంత వరకు చరిత్రలో ఏ రాజకీయ పార్టీ, ప్రభుత్వం నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల పంపిణీ లాంటి పథకాలను ప్రారంభించిన దాఖలాలు లేవని అన్నారు. నాలుగు పథకాలు ప్రతి ఒక్కరికి అందజేస్తామని, దీనిపై ప్రజలకు ఎవరికి ఆందోళన అవసరం లేదని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని తెలిపారు. మార్చి 31 వ తేదీ లోపు అన్ని గ్రామాల లబ్దిదారులకు పట్టాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, కొల్లూరు కిరణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 27 జనవరి 2025



# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తాం

**- ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి - ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలు ప్రారంభం**

**సూర్య రుద్రంగి**



అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న నాలుగు పథకాలు అందజేస్తామని రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. రుద్రంగి మండలం గైరిగుట్ట తండా గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసి చైర్మన్ చెలకల తిరుపతి హాజరై అధికారులతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చెలుకల తిరుపతి మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీని గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. నేడు గైరిగుట్ట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 57 మందికి, రేషన్ కార్డులు 13 మందికి, రైతు భరోసా కింద 132, ఆర్ ఓ ఎఫ్ ఆర్ 33 మంది ఎంపిక కావడం జరిగిందని వారికి నియామక పత్రాలు అందించామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద గ్రామంలో లబ్ధిదారులు ఎవరూ లేరన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ కొనసాగనుందన్నారు. ఇంకా మండలంలోని ఆయా గ్రామాల్లో పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోని వారు ఉంటే సంబంధిత కార్యాలయాల్లో తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను ఉద్దేశించి చేసిన సందేశాన్ని గ్రామ ప్రజల వీక్షించారు. కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ క్రాంతి కుమార్, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో నటరాజన్, మండల వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని, ఎంపీఓ సుధాకర్, డిప్యూటీ తహసిల్దార్ యాదగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గోపిడి రవీందర్ రెడ్డి, గజల్ లాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుం జలపతి, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య రుద్రంగి**



మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందిలకు స్వీట్లు పంపిణీ చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసి చైర్మన్ చెలకల తిరుపతి జాతీయ పథకాన్ని ఆవిష్కరించి మండల ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నటరాజ్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఏఎస్ఐ కన్నేరామ్ జాతీయ పథకాన్ని ఎగరవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి ముువ్వన్నెల జెండా ఎగరవేసి ప్రజాప్రతినిధులకు, చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. రుద్రంగి గ్రామ పంచాయితీ ఎదుట పంచాయతీ కార్యదర్శి రాందాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు, సిబ్బందిలకు స్వీట్లు పంపిణీ చేశారు. రైతు వేదిక వద్ద ఏఓ ప్రియదర్శిని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రెస్ క్లబ్ వద్ద ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నంద్యాడపు అంజయ్య జాతీయ పథకాన్ని ఎగరవేశారు. మానాల గ్రామపంచాయతీతో పాటు గిరిజన గ్రామాల్లో కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అన్ని గ్రామాలో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ముఖ్య కూడల్లో నాయకులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుధాకర్, డిప్యూటీ తాసిల్దార్ యాదగిరి, ఏఈవో జ్యోతి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, కేసి రెడ్డి నర్సారెడ్డి, మాడిశెట్టి అభిలాష్, పూదరి మహిపాల్, గంగం మహేష్, కొమురె శంకర్, మంచె రాజేశం, పల్లి గంగాధర్, తర్రె లింగం, దయ్యాల కమలాకర్, ఉప్పులూటి గణేష్‌తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.





## ప్రతిష్టాత్మక నాలుగు పథకాలు అమలు

**- అనంతపల్లిలో ప్రారంభించిన జడ్పీ సీఈఓ వినోద్**

**- అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందజేస్తామని జడ్పీ సీఈవో స్పష్టం చేశారు**

**సూర్య బోయినపల్లి**



మండలం అనంతపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు లబ్దిదారులకు అంద జేశారు.అనంతరం వారు మాట్లాడతూ. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీని గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు 172, రేషన్ కార్డులు 22, రైతు భరోసా 478, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 27 అర్హులు కు మంజూరు పత్రాలు అందజేశారు.ఇట్టి పథకాలు నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఇంకా ఆయా గ్రామాల్లో పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోని వారు ఉంటే సంబంధిత కార్యాలయాల్లో అర్జీలు అందజేయాలని సూచించారు.గ్రామ ప్రత్యేక అధికారి కే నారాయణ రెడ్డి, ఎంపీడీవో, జయశీల, మండల వ్యవసాయ అధికారి ప్రణీత, ఎంపీఓ శ్రీధర్, కార్యదర్శి అనిల్,పోలీసు సిబ్బంది, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి,తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై రామ్మోహన్

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి ఎస్సై బి రామ్మోహన్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు కనబరిచినందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా మండల నాయకులు మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రశంసా పత్రం అందుకున్న వీర్నపల్లి ఎస్సై ఎల్లా గౌడ్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల ఎస్సై ఎల్లా గౌడ్ ఆదివారం ప్రశంస పత్రం అందుకున్నారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌లు అందించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎల్లా గౌడ్‌ను పలువురు అభినందించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య గంభీరావుపేట**





మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో జాతీయ జెండాలను గురువారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ భూపతి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేందర్ పోలీసు స్టేషన్‌లో ఎస్ ఐ ఎల్ శ్రీకాంత్, ఫ్యాక్స్ కార్యాలయంలో న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు, గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ ఓ లక్ష్మణ్, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ నారాయణ రావు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాల స్పెషలాఫీసర్ పంచాయతీ కార్యదర్శిలు జాతీయా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

**సూర్య తంగలపల్లి**





తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జయంత్ కుమార్,పోలీస్ స్టేషన్లో ఎస్సై రామ్మోహన్,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ జాతీయ జెండాను ఎగరవేశారు.మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యాలయాల ముందు ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు,యువజన సంఘాల్లో అధ్యక్షులు,కుల సంఘాల్లో అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.

## చదువుతోపాటు ఆటల్లో రాణించాలి

**- ఏఎంసి డైరెక్టర్ బానోత్ కల్పన నాయక్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం శాంతినగర్ గ్రామంలో గైశెట్టి పావని పటేల్ కబడ్డీ నేషనల్ ప్లేయర్‌ను ఆదివారం గ్రామస్తులు శాలువాతో సన్మానించి బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఏఎంసి డైరెక్టర్ బానోత్ కల్పన నాయక్ మాట్లాడుతూ చదువుతోపాటు ఆటల్లో రాణించాలని అన్నారు. అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ బానోత్ కల్పన నాయక్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ రాజు నాయక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య ప్రకాష్, నాయక్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ సాయి కృష్ణారెడ్డి,బిజెపి మండల అధ్యక్షులు మాలోతు లక్పతి నాయక్, తిరుపతి, లక్కాకుల మల్లేశం, భూక్య చంద్రం, భూక్య రాజు, కంఠం రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులగా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మోర రాజు,ఫిషరీస్ జిల్లా కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.పిల్లలు,పెద్దలు తేడా లేకుండా అందరూ ఆనందోత్సాహాల మధ్య పండగ వాతావరణాన్ని నెలకొల్పడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మోర శ్రీకాంత్, సామల శ్రీనివాస్,మోర దేవేందర్,సామల గణేష్, మచ్చ వంశీ,ఉడుత సంతోష,ఆడేపు అమర్,మోర కిరణ్,వేముల మల్లెషం, అన్నల్ దాస్ నారాయణ,మోర నర్సయ్య,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
సోమవారం 27 జనవరి 2025


# పద్మశాలీలు ఐక్యత చాటాలి

## - మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

**సూర్య జగిత్యాల**

పద్మశాలీలు ఎక్కడున్నా ఐక్యతతో ఉండాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్‌కు మున్సిపల్ పద్మశాలి కౌన్సిలర్లకు, పాలక వర్గం పదవి కాలం ముగిసిన సందర్భంగా ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో ముందున్న పద్మశాలీలు రాజకీయ రంగంలో వెనుకంజలో ఉన్నారని, రానున్న రోజుల్లో ఐక్యతను చాటి రాజ్యాధికారం సాధించుకుందామని అన్నారు. మున్సిపల్ పాలక వర్గం తీర్మానంతో అంగడి బజార్ ప్రాంతంలో చేనేత మరమగ్గం చిహ్నంగా ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం అన్నారు. అంగడి బట్టల వర్తక సంఘం ఆధ్వర్యంలో దుకాణం సదుపాయాలు కల్పించేందుకు కృషి చేశామని పద్మశాలి సంఘం అభివృద్ధికి, చేనేత సహకార సంఘం ఎండోమెంట్ నుండి మన సంఘం అధీనంలోకి వచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీసీ



జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న పద్మశాలీకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం లేదని, అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకొని చట్టసభలకు ప్రాతినిధ్యం కల్పించకుండా విస్మరిస్తున్నాయని అన్నారు. గ్రామాల్లో వార్డు సభ్యుడి నుంచి అసెంబ్లీ వరకు పద్మశాలీల ప్రాతినిథ్యం ఉండే విధంగా రానున్న రోజుల్లో క్రియాశీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, పేర్కొన్నారు. పద్మశాలిలు యువత రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా రాణించాలని సూచించారు. విద్యా,వైద్య, పారిశ్రామికవేత్త, వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. పద్మశాలీలు వచ్చే ఎన్నికల నాటికి రాజకీయ శక్తిగా ఎదగాలని అన్నారు. అనంతరం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు భోగ గంగాధర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పద్మశాలిల నాయకత్వాన్ని మరింత బలపర్చుకోవాలని పిలుపునిచ్చారు. అప్పుడే అభివృద్ధితో పాటు తగిన గౌరవం ఉంటుందన్నారు. మన కుటుంబంలో ఏమైనా ఇబ్బందులుంటే సర్దుకుపోవాలన్నారు. పద్మశాలీలు అంటే ఒక కులం కాదనీ ఒక కుటుంబం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు క్యాధాసు నవీన్, గుర్రం రాము, దాసరి లావణ్య, ఆల్లె గంగాధర్, పద్మశాలి సేవా సంఘ అధ్యక్షులు బోగ గంగాధర్ చిన్న జిఅర్, ఉపాధ్యక్షులు బోగ రాజ్ కుమార్, జనరల్ సెక్రెటరి గాదాసు రాజేందర్, జాయింట్ సెక్రెటరి మనపురి మహేష్, ట్రేజరర్ కొక్కుల ప్రభాకర్, డైరెక్టర్లు మంచాల జమున, మ్యాన శబరీ, కస్తూరి నరేష్, కొప్పు సందీప్, వేముల శంకర్, సంబరి కళావతి మాజీ అధ్యక్షుడు అకుబత్తినీ శ్రీనివాస్, దాసరి మహేందర్ అంగడి బట్టల వర్తక సంఘం అధ్యక్షుడు ఎలిగేటి నర్సయ్య, మనపూరి శ్రీనివాస్, పద్మశాలి యువజన సంఘం నాయకులు అలిశెట్టి వేణు, మ్యాన రమేష్, కుసుంబ వినయ్, శేఖర్ కుల సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

# రక్త దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

## - ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ గంగ సాగర్

**సూర్య మెట్‌పల్లి**

మనిషి రక్తంలోని ప్రతి కణం వ్యక్తి ప్రాణాన్ని కాపాడుతుందని రక్త దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ గంగ సాగర్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని దుబ్బవాడలో ఆల్ హూధ వెల్ఫర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆల్ హూధ వెల్ఫర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు




చేయడం సంతోషదాయకమని యువత ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పట్టణంలో చాలా మంది మైనర్లు, యువకులు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని త్వరలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గంజాయి, మత్తు పదార్థాల నివారణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులను ఆల్ హూధ ఫౌండేషన్ అధ్యక్షుడు మహమ్మద్ షాదుల్లా (గుల్లు) ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి, కౌన్సిలర్ ఒజ్జేల బుచ్చి రెడ్డి, డాక్టర్‌లు ఆనంద్ బాబు, జాకబ్ కిరణ్, వెంకట్ రెడ్డి, సాయి కృష్ణ, విద్యాసాగర్ రెడ్డి, బ్లడ్ బ్యాంక్ ఫౌండర్ డాక్టర్ రజనీకర్ రెడ్డి, అశోక్ రెడ్డి, సాగర్ పటేల్, ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఆగ సురేష్, స్వచ్ఛంద రక్త దాత ఏనుగందుల ఉదయ్, యాసిన్, ఆల్ హూధ యూత్ అధ్యక్షుడు అబ్దుల్ అలీమ్ ఫౌండేషన్ సభ్యులు శాజీబ్, ఇర్ఫాన్, అజహర్, సమీయొద్దిన్, ఇక్కు, ఫరీద్ పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్‌లో ఎగిరిన మువ్వన్నెల జెండా

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలం రాజారాంపల్లి కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో టియూడబ్ల్యూజే (ఐజేయూ) మండల అధ్యక్షులు నల్లాల కుమార్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారతదేశ రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, రాజ్యాంగంలోని విలువలు, హక్కుల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి ప్రతి ఒక్కరూ, పాటుపడాలని సూచించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొడ్డు రాజేశం(నవ తెలంగాణ), ఉపాధ్యక్షులు బాలసాని శ్రావణ్ కుమార్(ఆంధ్ర జ్యోతి), గౌరవ అధ్యక్షులు నాగ సముద్రాల శ్రీనివాస్ (మన తెలంగాణ), కోశాధికారి గుండ గంగయ్య (ప్రజాకలం), పాత్రికేయులు బెత్తపు లక్ష్మీరాజం(వార్త), చిలుక సతీష్ (సూర్య), ఉప్పు రమేష్ (న్యూస్ తెలంగాణ, అలాగే విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహూతులను ఆకట్టుకున్న మహిళా సంఘాల ఉత్పత్తులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జగిత్యాల మండల మహిళ స్టాల్స్ ఏర్పాటు చేయగా ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ స్టాళ్లలో జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల నుండి జ్యూట్ బ్యాగులు, పెండ్లి కుండలు, పెండ్లి టోపిలు, చిరుదాన్యాల జావా, హెూం ఫుడ్ ఉత్పత్తులు, ఆగరబత్తులు, చిరు ధాన్యాల చిరు తిండి ఉత్పత్తులు, శాఖహారం, మాంసా హారం పచ్చళ్ళు తయారు చేసి స్టాళ్లలో ప్రదర్శించారు. ఉన్నతాధికారుల సూచన మేరకు ఏపీఎం వొదెల గంగాధర్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ స్టాళ్ళను పరిశీలించిన జిల్లా అధికారులు మహిళా సంఘాల పనితీరు భేష్ అని అభినందించారు.

# బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

**సూర్య మెట్‌పల్లి**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దోమకొండ రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని బంటుపేట జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ రంజిత్,కోట నరేష్, శ్రీనాథ్, భరత్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రర్ డి. సుజాత జాతీయ జెండాను ఎగరవేశారు. సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ సుజాత గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ స్టాఫ్ అరుణ్ కుమార్, గడ్డం తిరుపతి, డాక్యుమెంట్ రైటర్స్ మోహన్ రావు కడలి, ఇర్ఫాన్, రాజశేఖర్ తాళ్లపల్లి రాజు, వినీల్ కుమార్ శ్రీనివాస్, ప్రవీణ్, స్టాంప్ వెండార గంగాధర్ పాల్గొన్నారు.

# మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



మెట్‌పల్లి ప్రింట్ మీడియా (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐ జే యూ) ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు ఆగ సురేష్ మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి భూరం సంజీవ్, ఉపాధ్యక్షులు మాసుల ప్రవీణ్, మహ్మద్ అజీమ్, గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్, సంయుక్త కార్యదర్శి జంగం విజయ్, కోశాధికారి మక్సుద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లు సోహెల్, సాజీత్ పాషా, రఫీ ఉల్లా, మహేందర్,గణేష్,పింజారి శివ కుమార్, సమీయొద్దీన్ కుర్ర రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బల్దియా సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

## - మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

**సూర్య, జగిత్యాల**



పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల సేవలు చేస్తున్న కృషి వెలకట్టలేనివి అని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పదవీ కాలం ముగిసిన సందర్భంగా మున్సిపల్ అధికారులకు, శానిటేషన్ సిబ్బందికి సన్మానించి వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి, వారిని గౌరవించాలన్నారు. పట్టణంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిశుభ్రతకు కృషి చేస్తున్న జగిత్యాల మున్సిపల్ కార్యాలయం పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు శరన్, అనిల్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మారుతి, జవాన్లు, ఆర్పీలు, వార్డ్ ఆఫీసర్స్,ఏ వో శ్రీనివాస్, రజిత, లత, అజయ్,మనోజ్, ఉదయ్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, శానిటేషన్ సిబ్బంది, ఎలక్ట్రిక్ సిబ్బంది,కార్మికులు, డ్రైవర్లు తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రజా పాలన పథకాలు ప్రారంభోత్సవం


**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన సంక్షేమ పథకాలు పైలెట్ ప్రాజెక్టు కింద గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిత్ర వేణి గూడెంలో ఘనంగా ప్రారంభించారు. పైలట్ ప్రాజెక్టు కింద విడుదల చేసిన సంక్షేమ పథకాలలో నూతన రేషన్ కార్డులు 3 మంజూరు కాగా కుటుంబ సభ్యులతో కలిపి పది రేషన్ కార్డులు మొత్తంగా 13 రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 15 మందికి, రైతు భరోసా 154 మందికి, ఇందిరమ్మ ఇండ్లు 96 మందికి మంజూరై ప్రొసీడింగ్ లెటర్స్ అందజేశారు. ఈ సందర్భంగా మండల అధికారులు స్పెషల్ ఆఫీసర్ దేవప్రసాద్, ఎమ్మార్వో ముంతాజ్ బుద్దిన్, ఎంపీడీవో లచ్చాలు మాట్లాడుతూ సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని గ్రామంలో ఇంకెవరికైనా మంజూరు కాని వారి కైనా మళ్లీ అప్లై చేసుకుంటే రెండవ లిస్టులో వారిని పరిశీలిస్తామని తెలియజేశారు.

## క్రమపద్ధతిలో చివరి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అమలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - నూతన పథకాలను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య-సుల్తానాబాద్/ఎలిగేడ్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 4 నూతన పథకాలను క్రమ పద్ధతిలో చివరి లబ్ధిదారుడి వరకు అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి, ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామాలలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన పథకాలను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నాలుగు నూతన పథకాలకు ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అర్హులను ఎంపిక చేసి, సదురు వివరాలను పారదర్శకంగా గ్రామ సభలో ప్రవేశపెట్టి ఆమోదించుకొని అమలు చేస్తున్నామని అన్నారు. గ్రామ సభలో ప్రవేశపెట్టిన ప్రాథమిక జాబితా పై వచ్చిన అభ్యంతరాలను మరోసారి విచారించి అర్హత ఉంటేనే అమలు చేస్తామని, అదే సమయంలో పథకాలు రాలేదని అందిన ప్రతి దరఖాస్తులు పరిశీలించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాలను లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఎటువంటి పరిమితి లేకుండా రైతు భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. కాట్నపల్లి గ్రామంలో 650 రైతులకు దాదాపు 50 లక్షల వరకు రైతులకు సాయం అందుతుందని అన్నారు. 2023-24 సంవత్సరంలో ఉపాధి హామీలు 20 రోజులు పని చేసిన భూమి లేని వ్యవసాయ కూలీలను 50 మందు గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేసున్నామని అన్నారు. కాట్నపల్లి గ్రామాలలో 176 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నామని, అర్హులకు రేషన్ కార్డులు వస్తాయని, 4 పథకాలకు సంబంధించి అర్హులు ఎవరైనా ఎంపిక కాని పక్షంలో ఎటువంటి ఆందోళన చెందకుండా మండలం ఎంపీడీవోకు దరఖాస్తు చేస్తే మరొకసారి పరిశీలించి తప్పనిసరిగా పథకం అమలు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించామని, గత పది సంవత్సరాలలో ఒక ఇండ్లు కూడా శివపల్లి గ్రామానికి ఇవ్వలేదని అన్నారు. శివపల్లి గ్రామంలో నేడు 213 మందికి ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట కొంత ఆలస్యమైనప్పటికీ నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కార్యచరణ ప్రారంభించిందని అన్నారు. గతంలో పేదలకు పని కల్పించేందుకు చట్టబద్ధతను కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, ఆ నిరుపేద భూమిలేని లబ్ధిదారులకు నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12000 సంవత్సరానికి సహాయం అందించేందుకు నూతన పథకాన్ని ప్రారంభిస్తున్నామని, శివపల్లి గ్రామంలో 73 కుటుంబాలను ఎంపిక చేసి ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్పెషల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**- అంకంపల్లిలో పథకాలను ప్రారంభించిన అధికారులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, గ్రామసభల్లో చదివిన జాబితాల్లో పేర్లు లేని అర్హులైన వారి నుండి మళ్లీ దరఖాస్తులు స్వీకరించబడిన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం గణతంత్ర దినోత్సవ శుభదినం సందర్భంగా ప్రజా ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలను ప్రారంభించింది. అందులో భాగంగా ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ మండలం అంకంపల్లి గ్రామంలో సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు అందజేశారు. సందర్భంగా అధికారులు, నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కరెంటు బిల్లులు కట్టలేక ఇబ్బంది పడ్డ ప్రజలకు 200 యూనిట్ల విద్యుత్ మాఫీ చేసి సుమారు 80 శాతం మంది ప్రజలు కట్టే విద్యుత్ బిల్లు ప్రభుత్వం భరిస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు రాక ప్రజలందరికీ ఎంతో ఇబ్బంది పడ్డారని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి రేషన్ కార్డులు ఇచ్చారని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డులు లేని వారందరికీ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రతి సంవత్సరానికి 3500 ఇండ్లు మంజూరు కావడం జరుగుతుందని, నాలుగు సంవత్సరాలుగా దశలవారీగా ఇండ్లు లేని వారందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఎంపిక చేయడం జరిగిందన్నారు. అంకంపల్లిలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో 11 మంది లబ్ధిదారులకు, రేషన్ కార్డులు 48 మంది లబ్ధిదారులకు, ఇందిరమ్మ ఇండ్లు 149 మంది లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఇది నిరంతర ప్రక్రియని ఇందులో ఆందోళన పడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ మాల, ఎంపీడీవో రామ్మోహనాచారి, తహసిల్దార్ ఎండి వకీల్, ఏవో నాగార్జున, ఏపీఎం మంజుల, ఎంపీఓ కిరణ్,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, నాయకులు గాజనవేన సదయ్య, ఎండి మునీర్, ఆకుల చిరంజీవి,సబ్బని రాజమల్లు, మాదాసు సతీష్, కొత్తూరి మొండయ్య, సోనాయిటెంకం శివ, క్రాంతి, గాజుల మోహన్, వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపెల్లి మండల పరిషత్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఫయాజ్ అలి, సూపరిండెంట్ రవికుమార్ ఏపీఓ రమేష్ బాబు, ఏపిఎం సంపత్ కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

**- వ్యవసాయ మార్కెట్ లో...**



వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప తో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పృథ్వీరాజ్, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ జడల సురేందర్, కమిటీ సభ్యులు అర్థిదారులు హమాలీలు పాల్గొన్నారు.

**- ఆర్టీవో కార్యాలయంలో.....**



జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్టిఓ రంగారావు జెండా ఎగురవేసి జండాకు వందనం చేసి గీతాలాపన చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవి ఐ స్వప్న, మసూద్ అలీ, ఏ ఎంవి ఐ మధు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

**- గ్రామాల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు**



మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**- జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆధ్వర్యంలో**

పెద్దపెల్లి జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆధ్వర్యంలో 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా రియల్ ఎస్టేట్ కార్యాలయం ఆవరణలో జిల్లా అధ్యక్షుడు పెగడ రమేష్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎందరో మహానుబావులు దేశానికి చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కటికనపల్లి రవికుమార్, ఉపాధ్యక్షులు నర్ల అంజయ్య, కార్యదర్శి పోచాలు యాదవ్, డా. ఓద్నల రమేష్,దేవనంది సదయ్య, ఉప్పు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. మంథని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డిఓ కే సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మంథని పోలీస్ సిబ్బంది గౌరవ వందనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని తాసిల్దార్ రాజయ్య, డిటి గిరి, కార్యాలయ సిబ్బందితో ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## దట్టమైన పొగ మంచు-రాకపోకలకు ఇబ్బందులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఆదివారం ఉదయం దట్టమైన పొగ మంచు కురియడంతో రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 5 గంటల నుండి7 గంటల వరకు కమ్ముకున్న పొగ మంచుతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు అగుపడకపోవడంతో వాహనాల లైట్లు వేసినప్పటికీ ప్రయాణానికి ఇబ్బందులు తప్ప లేదు. ఇప్పటి వరకు ఇంత దట్టమైన పొగ మంచును చూడలేదని ప్రయాణికులు వాపోయారు.

## హెూంగార్డుకు నేషనల్ అతి ఉత్ క్రిష్టు సేవా పథకం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లికి చెందిన కె.రాజేశం హెూంగార్డు(Hg550)కు నేషనల్ అతి ఉత్ క్రిష్టు సేవా పథకం ఎంపికయ్యారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా రామగుండం కమిషనర్ శ్రీనివాస్ చేతుల మీదుగా రాజేశం పథకం అందుకున్నారు.

## మంథని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య మంథని**



మంథని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఎస్ఎల్బీ గార్డెన్‌లో జరిగిన ప్రెస్ క్లబ్ సర్వసభ సమావేశంలో అధ్యక్షులుగా అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శిగా పోతరాజు సమ్మయ్య, కోశాధికారిగా తగరం రాజు, ఉపాధ్యక్షుడి బర్ల సంపత్, సహాయ కార్యదర్శిగా గంధం అంజి బాబులను సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికా రులుగా సీనియర్ పాత్రికేయులు కొమురోజు మారుతి, అంకరి ప్రకాశ్‌లు వ్యవహరించారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం - రెచ్చగొట్టే వారి మాటలు విని ఆందోళనకు చెందొద్దు**
**- చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం**

**సూర్య, గంగాధర**

సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం కురిక్యాలలో 1091 మందికి రైతు భరోసా, 146 మందికి రేషన్ కార్డులు, 25 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 16 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే మంజూరి పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వమును పదేళ్లలో గత ప్రభుత్వం10 సంవత్సరాలలో చేసిందేమీ లేదన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని సంక్షేమ పథకాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పైలెట్ ప్రాజెక్టుగా



కురిక్యాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల అందజేయడం జరిగిందని అన్నారు. రానున్న నాలుగేళ్లతో పాటు, మరో ఐదేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందన్నారు. విడుదల వారీగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారం చేస్తూ గ్రామాల్లో కొంతమంది ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు.అబద్ధపు ప్రచారం చేసే వారిని నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దన్నారు. నియోజకవర్గం లోని ప్రతి ఇంటికి పెద్ద కొడుకునై సంక్షేమ పథకాలు వారి గడపలకు చేరవేస్తే విధంగా కృషి చేస్తాను. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపీడీవో రామ్, ఎంపీఓ జనార్దన్, స్పెషల్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రమ్య, పంచాయతీ కార్యదర్శి జ్యోతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, దుబ్బాసి బుచ్చయ్య,సత్తు కనుకయ్య, జావ్వాజి మహేందర్, మహేష్, వెంకటేష్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తినేది మొగని సొమ్ము, పాడేది మంది పాటానా కరీంనగర్ మేయర్

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషిని ఆధ్వర్యంలో జిల్లా బీసీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ హాజరై మాట్లాడుతూ నిన్న మొన్నటి వరకు ఒక పార్టీ నుంచి ఒక పార్టీకి వీడి ఇప్పుడు బిజెపిలో చేరగానే తన తప్పు ఒప్పులను కప్పిపుచ్చుకునేందుకు కరీంనగర్ మేయర్ సునీల్ రావు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్‌పై ఇష్టం వచ్చినట్లుగా అబద్దాలు చెబుతూ తన పూట గడుపుకునేందుకు బిజెపిలో మెప్పు పొందేందుకు చేరినారు.తాను మొదట కాంగ్రెస్ లో ఉన్నప్పుడు ఎమ్మెస్సార్ దయాభిక్షతో కాంగ్రెస్ లో ఉన్నత పదవులతో లబ్ధి పొంది ఆ తరువాత



టిఆర్ఎస్ పార్టీలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ సహకారంతో కరీంనగర్ మేయర్ పదవిని సొంతం చేసుకుని ఏ రాజకీయ నాయకుల దగ్గరనైనా మరియు కార్పొరేటర్ల దగ్గర నుంచి 15% కమిషన్ ఇచ్చిన తర్వాతే పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాక ఆయన మొదటి పౌరుడు అని సంగతే మరిచిపోయి కరీంనగర్ పట్టణ ప్రజలకు చేసింది ఏమీ లేక ఉజ్వల పార్కు, కాలోజీ నగర్ దగ్గర ఉన్న ఆక్రమించిన భూమిని కాపాడడం కోసం గంగుల కమలాకర్ పై ఇష్టం వచ్చినట్లుగా అబద్ధాలు చెబుతూ నీతులు వల్లిస్తున్నారు.. మీరు గత ఐదు సంవత్సరాల నుండి గంగుల కమలాకర్ గారితో తిరుగుతున్నప్పుడు ఇలాంటి విషయాలు మీకు గుర్తు రాలేదా ఇప్పుడు ఇప్పుడు ఎందుకు బయట పెడుతున్నారు. గంగుల కమలాకర్ కార్పొరేట్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా మంత్రిగా ఎన్నో అభివృద్ధి పనులు చేసి మన కరీంనగర్ పట్టణ ప్రజలలో ఒక అభిమాన ముద్ర వేసుకున్నారు. మీలాగా తిన్నింటి వాసాలు లెక్కపట్టే పని చేయలేదు. ఇప్పటికైనా మీరు మా బీసీ కేంద్ర సహాయ హోం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ గారిని తను చేసే అభివృద్ధి పనులకు అడ్డుపడకుండా నీచ రాజకీయాలు చేయకుండా ఒక కార్యకర్తల దూరంగా ఉండి చూసుకుంటు ఉండాలి. లేనిచో నేను ఇలాగా నే చేస్తాను అని విర్రవీగితే నీకు సరైన బుద్ధి చెప్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు దుప్పటపల్లి మురళి సరోజన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

**సూర్య, హుజూరాబాద్**



హుజూరాబాద్ డివిజన్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ప్రజలు, అధికారులు, ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలను చక్కగా అలంకరించారు. తోరణాలు కట్టి ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు విద్యాసంస్థల విద్యార్థులు ' ప్రభాత్ భేరి ' నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ నాయకుల వేషధారులతో పిల్లలు పట్టణంలోని పలు వీధుల గుండా భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు సంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. అనంతరం ఇటీవల జరిగిన క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. హుజూరాబాద్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మూడు రంగుల జెండాను అధికారులు ఎగురవేశారు. వివిధ సంఘాలు, ప్రైవేటు కార్యాలయాల్లో వద్ద జాతీయ పతాకాలను ఎగరవేశారు. హుజూరాబాద్ కోర్టు భవన సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, న్యాయమూర్తులు పాలడుగు అలేఖ్య, స్వాతి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమేష్ బాబు, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శ్రీనివాస్ జీ, ఎంవిఐ కార్యాలయంలో మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సల్వాది సమ్మయ్య, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె. కనకయ్య, ఏడిఏ కార్యాలయంలో ఏడిఏ గూండా సునీత, ఆర్అండ్ డీఈఈ కార్యాలయంలో సీనియర్ సహాయకులు మహేందర్, సీడీపీవో కార్యాలయంలో సీడీపీవో జి. సుగుణ, పోలీస్ స్టేషన్‌లో టౌన్ సిఐ గుర్రం తిరుమల్ గౌడ్, రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తూర్పాటి సునీత, గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎం. కనకలక్ష్మి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందు, ఏరియా సూపరింటెండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఆర్టీసీ డిపోలో డీఎం రవీంద్రనాథ్, బస్తీ దవఖానలో డాక్టర్ జరీనా, చెల్పూరు పీహెచ్సీలో డాక్టర్ మధు, సింగాపూర్ లోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్, ఎమ్మార్సీలో ఎంఈఓ శ్రీనివాస్, కార్మిక శాఖ కార్యాలయంలో లేబర్ ఆఫీసర్ చందన, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఆంజనేయ రావు, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఇందిరా దేవి, కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తాజా, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, తాజా, మాజీ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, పలువురు వార్డెన్లు, పలువురు తాజా, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, రాజకీయ పార్టీల నేతలు, సీనియర్ నాయకులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాదం స్వామి యాదవ్‌కు సన్మానం

**సూర్య, కొత్తపల్లి**

ఇటీవల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియామకం అయిన గాదం స్వామి యాదవ్ ను పలువురు కాలనీవాసులు సన్మానించారు. భవిష్యత్తులో స్వామి యాదవ్ మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి చిల్డ్రన్స్ పార్క్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బహుమతులు ప్రధానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని కొండపాక గ్రామ ప్రాథమిక పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న బహుమతులు ప్రకటించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రామగుండం రాజ్ కుమార్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు హరి బాబు, అంగన్ వాడి ఉపాధ్యాయురాలు మాధవి, పిఎస్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

**- ఇప్పలపల్లిలో...**



రిపబ్లిక్ డే సందర్భంగా ఇప్పలపల్లి స్కూల్ చైర్మన్ కొలిపాక సునీత సదయ్యలు ఇప్పలపల్లి గ్రామ సెక్రటరీ రవీందర్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు టిఫిన్ బాక్సులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిషర్ మెన్ కాంగ్రెస్ వీణవంక మండల్ చైర్మన్ ఎలవేణి సదయ్య, ముదిరాజ్ కమిటీ సభ్యులు, ఇప్పలపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా జమ్మికుంట కమిషనర్‌కు పురస్కారం

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటి పన్ను వసూళ్లలో అగ్రగామిగా, జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమాలు అత్యున్నతంగా, గొప్పగా నిర్వహించినందుకు, జిల్లా వ్యాప్తంగా మేప్మా కార్యక్రమంలో ముందుండి నడిపించినందుకు గాను ఉత్తమ అధికారిగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా మహమ్మద్ అయాజ్‌ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ తనకు ఈ గుర్తింపు రావడానికి తన ఉద్యోగుల సహకరమేనని కారణమని ఆయన అన్నారు. ఈ సత్కారానికి కృషి చేసిన మిత్రులాంటి ఉద్యోగులకు, పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇండియన్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు వితరణ

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



ఇండియన్ ఫార్మసీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలలో భాగంగా ఇండియన్ ఫార్మసి 24/7 service, ఐబీ చౌరస్తా ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్, వృద్ధులు, స్వాతంత్ర సమర యోధులకు 120 మందికి ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందజేశారు. 75,000 విలువ కల ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉచితంగా ఇవ్వడం జగరినది.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రావు ద్వారా అందజేశారు ఇండియన్ మెడికల్ మేనేజ్మెంట్ నారాయణ, రాము, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవ కానుకలు

**సూర్య, వీణవంక**



నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ఆ బాలల కోసం మంచి విద్య, వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలతో పాటు మనందరిది అని గుర్తించిన రెడ్డిపల్లి గ్రామ తాజా, మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య గ్రామంలోని ప్రభుత్వ యుపిఎస్ పాఠశాలలోని విద్యార్థులు అందరికి గ్లాసులు, ప్లేట్స్, వాటర్ బాటిల్స్, ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్యేక బహుమతులని అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌తో పాటు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు, ప్రజలు పాలు పంచుకున్నారు.

## మంటపశాలకు నిధుల కోసం ప్రణవ్ బాబుకు వినతి

**సూర్య, హుజూరాబాద్**



హుజూరాబాద్ పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయంనకు మంటపాన్ని నిర్మించడానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేసేలా కృషి చేయాలని హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబును కోరారు. హుజూరాబాద్ పట్టణంలో ప్రజలకు ఇష్టమైన దేవుడని, ఆయన దర్శనానికి వచ్చే భక్తులకు టాయిలెట్లు లేక ఇబ్బంది పడుతున్నారని, వాటిని నిర్మించేలా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేయాలని కోరారు.

# లక్ష్ ప్రీమియర్ లీగ్ సెమీఫైనల్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎంఎల్ఏ

## - కరీంనగర్‌కు క్రికెట్ స్టేడియం హామీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

లక్ష్ ప్రీమియర్ లీగ్ (ఎల్‌పీఎల్) సెమీఫైనల్స్‌లో గౌరవకరమైన జాతీయ పతాక ఆవిష్కరణ ఘనంగా జరిగింది. బొమ్మకల్ ఎల్‌పీఎల్ గ్రౌండ్స్‌లో కరీంనగర్ ఎంఎల్ఏ గంగుల కమలాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్, నంపల్లి శ్రీనివాస్, మహేష్, కర్ర సూరి, నవాజ్, అలాగే రాబోయే ఎమ్మెల్సీ అభ్యర్థి ముస్తాక్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ భారతదేశ సమృద్ధమైన వారసత్వం, సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని గురించి మాట్లాడారు. తెలంగాణలోని ఐక్యత, సౌహార్దతకు ప్రతీక అయిన "గంగా-జమునా తహజీబ్"ను కొనియాడారు. ఈ ఏడాది



టోర్నమెంట్‌లో 168 జట్లు పాల్గొనడం, 41 రోజుల పాటు కొనసాగడం చాలా గొప్ప విషయమని, ముస్తాక్ అలీ యొక్క నమ్మకాన్ని ప్రశంసించారు. యువతను ముస్తాక్ అలీ నాయకత్వాన్ని మద్దతు ఇవ్వాలని ప్రోత్సహిస్తూ, కరీంనగర్ అభివృద్ధి, పురోగతిని ముందుకు తీసుకెళ్లడంలో వారి కీలకమైన పాత్రపై విశ్వాసం వ్యక్తం చేశారు. గంగుల కమలాకర్ ఒక ముఖ్యమైన ప్రకటన చేస్తూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కరీంనగర్‌లో ఆధునిక సదుపాయాలతో క్రికెట్ స్టేడియం నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. క్రీడాస్ఫూర్తి, దేశభక్తిని ప్రతిబింబించిన ఈ కార్యక్రమం, ఈ ప్రాంత యువత ప్రతిభను, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పెంపొందించేందుకు నాయకత్వం తీసుకున్న నిబద్ధతను స్పష్టం చేసింది. మరిన్ని వివరాలకు సంప్రదించండి: లక్ష్ ప్రీమియర్ లీగ్ కమిటీ ఫోన్: 9704120935.



# టిఎన్జీవోల సంఘ భవనంలో గణతంత్ర వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు టిఎన్జీవోల సంఘ భవనంలో తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గణతంత్రం అంటే ప్రజలే ప్రభుత్వమని ప్రభుత్వమే ప్రజలని ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలు ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగమని... 76 సంవత్సరాల నుండి ఘనమైన చరిత్ర ఉన్న రాజ్యాంగాన్ని ఎంతో



దూరదృష్టి తో రచించిన ముసాయిదా కమిటీ చైర్మన్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఈరోజు స్మరిస్తూ వారికి తెలంగాణ ఎన్జీవోల సంఘం పక్షాన ఘనంగా నివాళులర్పిస్తూ జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, అసోసియేట్ అధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, టీజీవో అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్, కేంద్ర సంఘం నాయకులు నాగల నరసింహ స్వామి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీంధర్ సింగ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత రావు, తిమ్మాపూర్ అధ్యక్ష కార్యదర్శులు పోలు కిషన్, నాగరాజు, రూరల్ అధ్యక్షుకార్యద ర్శులు వాస్తవిక్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ఇరుమళ్ళ శారద, సబితా, శైలజ, రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, విజయ్ కుమార్, మల్కా రాజేశ్వర రావు, కోండయ్య, రామస్వామి, శంకర్, అజ్గర్, జలాలుద్దిన్, అక్బర్, కేశవ రెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తితో గణతంత్ర దినోత్సవం

## - అద్విత లో ఇండోర్ స్పోర్ట్స్ ఏరినా ప్రారంభం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్‌లోని అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా, దేశభక్తి భావనతో ఘనంగా నిర్వహించింది. జాతీయ జెండాను ఆవిష్కరించడం ద్వారా కార్యక్రమం ప్రారంభమైంది, తదనంతరం జాతీయ గీతాన్ని



ఆలపించారు, ఇది అందరిలో గర్వాన్ని, ఐక్యతను నింపింది. స్కూల్ చైర్మన్ కోమరయ్య సౌగాని తన కీలక ప్రసంగంలో రాజ్యాంగ ప్రాముఖ్యతను, దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్రను ప్రస్తావించారు. డైరెక్టర్ అనుదీప్ సౌగాని, విద్యను సంప్రదాయం, ఆవిష్కరణ కలయికగా మార్చే సాధనంగా చూడాలని తన విజన్‌ను పంచుకున్నారు. ప్రిన్సిపాల్ మాధురి స్వేత, విమర్శనాత్మక ఆలోచన, సమగ్ర అభివృద్ధి ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, ప్రపంచ నాయకులుగా విద్యార్థులను తయారు చేయడంలో స్కూల్ అంకితభావాన్ని చాటారు. వైస్ ప్రిన్సిపాల్ దివ్య, టీచర్ల బృందం తమ సలహాలను అందించి, విద్యార్థులను అత్యుత్తమ లక్ష్యాల సాధన కోసం ప్రేరేపించారు. కార్యక్రమం విద్యార్థుల సాంస్కృతిక మరియు విద్యాపరమైన ప్రదర్శనలతో అలంకరించబడింది, వీటిలో దేశభక్తి, ఆవిష్కరణ, స్థిరత్వం వంటి విషయాల సమీకరణ కనిపించింది. నాటకాలు, నృత్యాలు, ప్రసంగాలు, సంగీత ప్రదర్శనలు సృజనాత్మకంగా ముడిపడి, భారతదేశం యొక్క గొప్ప వారసత్వాన్ని ప్రదర్శించాయి. కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని జోడిస్తూ, స్కూల్ తన నూతన ఇండోర్ స్పోర్ట్స్ జోన్‌ను ప్రారంభించింది, ఇది క్రీడాస్ఫూర్తి, శారీరక ఆరోగ్యం ప్రాధాన్యతను తెలియజేసింది. గణతంత్ర దినోత్సవ వేడుకలు కృతజ్ఞతాభివందనం, మెరుగైన రేపటి వాగ్దానంతో ముగిసాయి. ఈ కార్యక్రమం విద్య, కళలు, క్రీడలలో అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ ప్రావీణ్యానికి నిదర్శనంగా నిలిచింది.

# శ్రీ వెంకటేశ్వర కాలనీలోజాతీయ జెండా ఆవిష్కరణ

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంక టేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిందం నరసయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భావితరాలకు కాలనీలోని జెండా ప్రాంగణం స్ఫూర్తిదాయకంగా నిలిచే విధంగా ఫ్రీడమ్ ఫైటర్స్, మహనీయుల చిత్రాలు, విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి వేడుకల్లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర, సుధాకర్ రెడ్డి, ముత్యాల శంకర్ శర్మ, మృత్యుంజయం, బైరి లక్ష్మయ్య, రాజిరెడ్డి, మృత్యుంజయం, బండి మొగిలి, అనంతరెడ్డి, నారాయణ, చిందం అంజి, బొంతల రాణి, శోభ శ్రీ, పంచముఖ హనుమాన్ దేవాలయ ప్రధాన అర్చకులు తిరునగిరి చక్రధర స్వామి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారతదేశ రాజ్యాంగం చాలా గొప్పనైనదని, ఇతర దేశాలకు స్ఫూర్తిదాయకమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్ మైదానంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో దేశ ఔన్నత్యాన్ని, జాతీయ నాయకుల త్యాగాలను చాటిచెప్పేలా నిర్వహించబడినటువంటి అల్ఫోర్స్ గణతంత్ర ఉత్సవ్ 2025 వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి పూలమాలలు వేసి త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించి ప్రసగించారు. అనంతరం విద్యార్థులు విభిన్నరీతిలో



తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాన్ని, దేశ సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రదర్శించిన గౌరవ వందనాన్ని వారు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పారమిత విద్యాసంస్థలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులచే వేయబడిన పిరమిడ్‌లు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు సందర్భంగా విద్యార్థులకు, తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, వినోద్ రావు, రాకేశ్, అనూకర్ రావు, వి.యు.యం.ప్రసాద్, టి.యస్. వి.రమణ, హనుమంత రావు, ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అచీవర్స్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థినీ విద్యార్థులు దేశభక్తి గీతాలు, నినాదా లతో ప్రభాతభేరి నిర్వహించారు. ప్రభాతభేరిలో విద్యార్థినీ విద్యార్థుల ఫ్లాష్ మాబ్స్ అలరించాయి. అనంతరం పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేయగా పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి పతాకా విష్కరణ చేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు తమ నృత్యాలు, గీతాలతో దేశభక్తిని పెంపొందించేలా అలరించారు. దీనిలో సైనికుల సేవలను,త్యాగాలను స్మరిస్తూ ప్రదర్శించిన నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీ సి.హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ సి.హెచ్. పల్లవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భగవతి. ఆర్విన్ ట్రీ పాఠశాలలలో గణతంత్రదినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారత గణతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు పాల్గోని మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ ఎంతోమంది అమరుల త్యాగఫలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని గుర్తుచేశారు. ప్రతి భారతీయుడు కూడా తమవంతు బాధ్యతగా తమ కర్తవ్యాలను నిర్వహించాలని అన్నారు. మన దేశ ప్రజలు అన్ని రంగాలలో ముందుంటున్నారని, విదేశాలలో సైతం మన దేశ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంతే కాకుండా చిన్నారులు స్వాతంత్ర్య సమరయోదుల వేషధారణలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చివరగా రమణరావు అందరికి గణతంత్రదినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయినీ ఉపాద్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బృందావన్ గార్డెన్స్‌లో భగత్ నగర్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆద్వరంలో సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం దిగ్విజయంగా జరిగినది. దీనికి గాను తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కేలండర్‌నీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాపులు అందరూ ఐక్యంగా ఉండి రాజ్యాధికార దిశగా సాగాలని పిలుపునిచ్చారు.

